# పరివర్తన

రచన : డి. సుధారాణి.

[గత సంచిక తరువాయి]

రత్తి అలుపుకు సీతాలు లేచి కూర్చున్నాడు మంచం మధ్యలో.

రత్తాలు గబగబా పరుగెత్తి కొడిగుడ్డు దీపం పట్టుకు వచ్చి జోగుల్ని పరిశీలనగా చూసింది.

"మావా! యితడు మన జోగులే...నీ అన్యాయం చేసిన జోగులు మఱదలు ఏడ నీవు చేసిన అన్యాయానికి జీవితంపై రోసి దేశాలపై చెప్పా చేయకుండా పోయిన మనజోగులే! ఎప్పుడొచ్చాడో! నీవుచేసిన చెడ్డపనికి నీపై పగ తీర్చుకోవటానికి వచ్చినాడులా వుంది. కాని...నీ సంగతి అతనికేం తెలుసు? నువ్వు తోటకాడ బలవంతం చేస్తే ఆ పాలేరు రంగని చేతిలో చావు దెబ్బలు తిని... తర్వాత ఆ పాడు జీవితంపై రోసిపోయి, నీవు మారిపోయావని నీ మఱదలు చావుకు నీవు పడిన బాధా పొంది నవ్యదా అతనికేం తెలుసు? నువ్వు యింకా మునుపటి అన్నవే అనుకున్నాడు. మరదలి మరణం నిన్ను మార్చేసిందని నీ జీవితం చక్కగా నడుస్తోందని అతని కోసం నీవెంత వెదికింది, అతనికేం తెలుసు మావాఁ! నిండా తాగినట్లుంది. మావాఁ! మంచం పైకి పడదాం." అంటూ నిశ్చేష్టుడైన భర్తను తట్టి లేపింది.

ఇద్దరూ కలసి జోగుల్ని ఎత్తి మంచం మీద పడుకోబెట్టారు. సీతాలు నీళ్ళు తెచ్చి ముఖంపై చల్లాడు. కొద్ది క్షణాలు ఆతృతతో కూడిన చూపులతో తమ్ముణ్ని పరీక్షించాడు. ఏమూలో తమ్ముని పైనున్న మమకారము...అతని రక్తంలోని సంబంధం అతన్ని వ్యధా పూరితున్ని చేసింది.

"జోగులూ! ఎలావుంది? " అంటూ అడిగింది రత్తాలు.

"జోగులూ! ఎప్పుడొచ్చావు? ఇంటికి రాలేదేం! నీ భార్య ఎడల నేను చేసిన పాపానికి నీ కిష్టంవచ్చిన శిక్ష విధించరా! అందుకు సిద్ధంగా వున్నాను." అంటూ తమ్ముని పాదాలవద్ద చతికిలబడ్డాడు సీతాలు.

జోగులు గబుక్కున లేచి కూచున్నాడు. "అన్నయ్యా! నీలో మార్పువచ్చిందా?" అంటూ ఆశ్చర్యంగా చూశాడు.

"అవును జోగులూ! మీ అన్నయ్య నిజంగా మారిపోయాడు తాను మారటమే కాదు—తన స్నేహితుల్నందర్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాడు. అదంతా మా చెల్లె పుణ్యం..." అంటుంటే రత్తం కళ్ళలోనే కాక అచ్చి జ్ఞాపకం వచ్చి జోగులుకి సిగ్గులేకుండా తనుచేసిన తప్పిదానికి సీతాలు కళ్ళలో కన్నీళ్లు చిప్పిల్లాయి.

# కన్నీటి కెరటాలు

రచన : "వాలేకార్"

మసకమసక చీకట్లను అప్పుడప్పుడే పారద్రోలుతూ ముసురుకుంటున్న మసక వెలుగు కేసి చూస్తున్నది.

అది పుష్యమాసం కావడంచేత ఎముకల్ని కొరికే చలి ఆ చలిలో వణుకుతూ కణతల్ని బిగపట్టి పళ్లు కటకట లాడుతున్నా లెక్కచేయకుండా ముగ్గుల్లో మునిగి వుంది కాంత

వెధవ చలికాలం సంక్రాంతిల్లోనే రావాలా? అంటూ ఓ ప్రక్క చలిని తిడుతూనే మరో ప్రక్క పేడకళ్లాపు జల్లి ముచ్చటగా ముగ్గులు వేస్తున్నది కాంత. తెలుగు ఆడపడుచుల ఏకైక పండగ సంక్రాంతి. అందుకే తెల్లవారఝామున మంచుకురుస్తున్నా, చల్లగా వీచే చలిగాలిని సైతం లెక్కచేయకుండా తలంటు స్నానంచేసి ముగ్గుల ముచ్చటల్లో మునిగివుంది తను.

అప్పటికే ముగ్గులు రోడ్ని సగానికిపైగా ఆక్రమించుకున్నవి. ఇక ముగ్గులు వేసేందుకు అంగుళం మేర కూడా చోటులేక అసంతృప్తిగా లేచి ముగ్గులపై పేడగొబ్బిళ్ళు పెట్టి అందులో గుమ్మడిపూలు గుచ్చి వాటికి పసుపు కుంకాలు పెట్టిన కాంత ఒకసారి తన పనితనాన్ని చూసుకుని తృప్తిపడింది. అంతవరకూ వొంచిన నడుం ఎత్తకుండా కష్టపడి వేసిన ఆ ముగ్గుల అందాన్ని చూస్తున్న కాంతకు కళ్ళలో తృప్తినిండిన ఆనందజీరలు మెరిశాయి, మరొక్కసారి ముగ్గులవైపు చూస్తూనే లోపలకెళ్ళింది "కాంత"

కాంత ఆడపడుచు, రాధ పండుగకు పుట్టింటికొచ్చి వదిన వేస్తున్న ముగ్గులను చూస్తూ అప్పటికే కాంత అంటే పడేదికాదు. ఆ ముగ్గుల్ని చూస్తూ తనకు ముగ్గులు వేయడం రాదనే ఉక్రోషంతో కాంత పనితనాన్ని సహించలేక ఎలాగైనను ఆ ముగ్గుల్ని చెడగొట్టాలని కాంత లోపలకెళ్ళగానే వెంటనేవచ్చి కాలితో ముగ్గుల్ని గొబ్బిళ్ళ చెరపసాగింది. ఏదో మరచి బయటికొచ్చిన కాంత ఆ దృశ్యాన్ని చూసి అనుకోని ఈ మహాత్ సంఘటనకు చలనంలేని స్థాణువులా వుండిపోయింది. ఎంతో కష్టపడ్డ తన శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరైంది.

చెప్పలేనంత బాధతో కంటతడి పెట్టుకున్న కాంత రాధా ఏమిటీపని?

నీ కడుపుమంట ఇక చల్లారిందా??